కాలగర్భములో కలిసిపోయి, చర్మచక్షువుల చేత చూడబడేవన్నీ మార్పు చెందేటువంటివే. చర్మ చక్షువులు మార్పు చెందేటువంటివి. చూడదగిన ప్రపంచము కూడా మార్పు చెందునదే. కనుక మానవుడు చర్మచక్షువులతో చూసి తృప్తి పడేటువంటిది అజ్ఞానము. కన్నులు కేవలం మానవులకు మాత్రమే కాదు. దానవులకు పశుపక్షిమృగాదులకు కూడా వుంటున్నవి. చీమలకు దోమలకు కూడా వుంటున్నవి కన్నులు. అవి కూడా చూస్తున్నవి దృశ్యకల్పితమైన జగత్తును. మానవుడు యీ చర్మచక్షువులతో చూడగలిగినవన్నీ కూడా కేవలము వింతగా భావిస్తున్నాడు. చింతలుగా అనుభవిస్తున్నాడు. కాని యిది మానవునికి సంబంధించిన సత్యదృష్టి కాదు.

మానవుడు జ్ఞాన చక్షువుతో జగత్తును చూసి ఆనందించాలి. విజ్ఞాన సుజ్ఞాన ప్రజ్ఞావంతుడైన మానవుడు కేవలం చర్మచక్షువుల తోనే తృప్తిపడే స్వభావము కేవలం అల్పస్వభావము. మానవత్వము దివ్యత్వముతో కూడినది. దివ్యదృష్టిని మనము సంపాదించుకోవాలిగాని చర్మదృష్టిని మాత్రం అభివృద్ధి పరచుకోటం కాదు. అదియే ధ్యానము అన్నారు. ధ్యానమనగా ధ్యానం, ధ్యేయం, ధ్యాత యీ మూడింటి యొక్క ఏకత్వమే ధ్యానమని సనత్ కుమార్ చెప్పాడు. ధ్యాత చేసేటువంటి వ్యక్తి. ధ్యేయము చేయింపబడే వ్యక్తి. ఈ ధ్యాత ధ్యేయములకు మధ్యలో ధ్యానం యీ రెండింటిని connect చేసేటువంటిది. అదే తత్త్వమసి. తత్ అది. త్వం-యిది. దీనికి దానికి link చేకూర్చువంటిదే అసి. అదే విధముగా ధ్యానము ధ్యాతకు ధ్యేయమునకు సన్నిహిత సంబంధ బాంధవ్యమును చేకూర్చునది. కాని యిది అసాధ్యము. మానవుడు ధ్యానమునకని గంటల కొలది కూర్చుంటున్నాడు. కాని ఒక్క క్షణమైనా మనస్సును తాను నిల్పగలుగుతున్నాడా? లేదు. అలాంటి ధ్యానం చేసి ప్రయోజనము ఏమిటి?

కనుక ధ్యాననిమిత్తమై గంటల కొలది కాలము వ్యర్థము గావించటము సార్థకమనిపించుకోదు. నీవు నీ కర్మలయందు మనసునుంచి కర్మల నాచరించు. అదే ధ్యానము. ధ్యానమనగా చక్కని చిన్నమాటలతో చెప్పాలంటే మనసునకు పని యివ్వటమే. ఈ work లేకుండా వున్నప్పుడు యీ మనస్సు అనేక రకములుగా పరుగెడుతుంది. కనుక మనస్సును పని యివ్వటమే ధ్యానము. ఆ పని ఎట్టిపని యివ్వాలి అనేది విచారణ చేయాలి. పవిత్రమైన, పరోపకార బద్ధమైన, ఆనందవంతమైన, స్వార్థరహితమైన పని యివ్వాలి. ఈ పని యిట్టిది చేయాలనే విచారణే discrimination knowledge. ఆ discrimination knowledge కు determination చాలా అవసరం. ఈ determination, discrimination రెండింటి యేకత్వం చేతనే practical knowledge

